సంపుటి - 5 జూలై-2021 సంచిక-1

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................3

దానము (ఇచ్చుట...........................................5

శోధన.........................................................7

బైబిల్ దర్శనం ................................................9

పునీత సెబస్తీను.............................................11

పునీత తోమాసు............................................13

శుభవచనం బైబిల్ క్విజ్....................................15


ఇంద్రధనుస్సు.................................................17

ఏంజెల్స్ కార్నర్..............................................18

యువస్పందన................................................19

బైబిల్ దృశ్యమాలిక........................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.........................23


**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో — ఫాదర్ యోహాన్

ఫాదర్ మహేశ్ — సిస్టర్ క్రిస్టీన CMC

సిస్టర్ హృదయ ASMI — Mr. J. లూర్ధు స్వామి

Mr. M. సత్యం — Mrs. K. శ్రీలత

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswaramadilabad@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

"నీవు ప్రేమమయుడవు కనుక నాకు జీవము నిమ్ము.
నేను నీ శాసనములను పాటింతును. ప్రభూ! నీవు
కలకాలము నిలుచుదువు. నీ వాక్యము ఆకసమున
శాశ్వతముగా నుండును. నీ విశ్వసనీయత
యుగయుగములు ఉండును. నీవు భూమిని నెలకొల్పగా
అది స్థిరముగా నిల్చియున్నది".

(కీర్తన 119, 88-90)

ఫిబ్రవరి నెల
శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి
ఎమ్, లావణ్య, సిర్పూర్
రెండవ బహుమతి
బి. ఆల్ఫీ, మంచిర్యాల
మూడవ బహుమతి
ఎ.కళ్యాణి, సాలిగాం

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

ఫిబ్రవరి నెల
ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి
ఎస్. బాలస్వాతిక్, దేవాపూర్
రెండవ బహుమతి
డి. రక్షిత, జెండావెంకటాపూర్
మూడవ బహుమతి
ఎస్. సాహిణి, ఇంద్రవెల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

# తండ్రి గారి సందేశం....



## ప్రభువునకు మనమేమి చెల్లింతుము?

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

ప్రభువు మనకు చేసిన ఉపకారములన్నిటికి తిరిగి మనం ప్రభువునకు ఏమి చెల్లించగలము? ప్రభువు మనకు అనుగ్రహించిన మేలులను లెక్కపెట్టడం ఎవరితరము కాదు. ప్రభువు మనకు అన్నిటిని దానముగా ఇచ్చాడు. "క్రీస్తు యేసు నందలి తన మహిమైశ్వర్యముల కనుగుణముగా నా దేవుడు మీ అవసరములన్నటిని తీర్చును." (ఫిలిప్పీ 4,19-20). "క్రీస్తు నందు దేవుడు, మనలను ఆశీర్వదించి, మనకు దివ్యలోకపు ప్రతి ఆధ్యాత్మికమైన ఆశీస్సులను ఒసగుచున్నాడు!" (ఎఫెసీ 1,3). సమస్తము దేవుని దానము. ''ఇతరుల కంటె నిన్ను అధికునిగ పరిగణించునదెవరు? దేవుని నుంచి పొందనిది నీవద్ద ఏమైన ఉన్నదా? మరి ఈ విధముగా పొందినదైతే నీకు ఉన్నది దేవుడు ఇచ్చిన దానము కాదని నీవు ఎట్లు గర్వింపగలవు?'' (1కొరింతీ 4,7). ఈ వాక్యములన్ని దేవుడు మనకు అవసరమైన సమస్తాన్ని ఇస్తున్నారని తెలియజేస్తున్నాయి. అలాగైతే మనం దేవునికి ఏమి ఇవ్వగలము?

**మన ప్రేమ**

మన ప్రేమను ప్రభువునకు మనం సమర్పించాలి. "ప్రభువు నా మొర వినును కనుక నేను ఆయనను ప్రేమింతును. ఆయన నా విన్నపమును ఆలకించును" (కీర్తనలు 116,1). క్రొత్త నిబంధన దీనిని ఇలా తెలియజేస్తుంది. "దేవుడు మనలను మొదట ప్రేమించుట చేతనే మనమును ప్రేమింతుము" (1 యోహాను 4,19). మనం దేవుని నిజంగా ప్రేమించినట్లయితే, ఆయనను ఆనందింపజేయడానికి ఏద్దైనా చేస్తాం, ప్రతిదీ చేస్తాం.

**మన కృతజ్ఞతాస్తుతి**

దేవునికి మనము కృతజ్ఞతా స్తుతలు చెల్లింప బద్ధులమై యున్నాము. ''ప్రభువు నాకు చేసిన ఉపకారములకు గాను ఆయునకు ఏమి అర్పింపగలను?" (కీర్తన 116,12) అని ప్రశ్నించే కీర్తనకారుడు తనే ఇలా బదులిస్తున్నాడు. "నేను నీకు కృతజ్ఞతాబలిని అర్పింతును. నీ నామమునకు వందనములు చెల్లింతును" (కీర్తన 116,17). "మన ప్రభువుగు యేసు క్రీస్తు ద్వారా ప్రతి విషయమును గూర్చి తండ్రి దేవునకు సర్వదా కృతజ్ఞతలను అర్పించుకొనుడు'' (ఎఫెసీ 5,20) అని క్రొత్త నిబంధనలో పౌలు గారు అంటున్నారు.

**మన సమయం**

దేవునికి మన సమయాన్ని సమర్పించాలి. "కనుక, మీరు ఎట్లు జీవించుచున్నారు అను దానిని గూర్చి శ్రద్ధ వహింపుడు. జ్ఞానహీనులవలె జీవింపకుడు. వివేకవంతులవలె జీవింపుడు. ఇవి చెడు దినములు కనుక దొరికిన ప్రతి అవకాశమును సద్వినియోగము చేసికొనుడు" (ఎఫెసీ 5,15-16). అని పునీత పౌలు గారు అన్నారు.

"నా జీవితం ఎంత విరామం లేకుండా ఉందో నీకు తెలియదు. ప్రభువునకు సమయం కేటాయించే సమయం నాకు లేదు" అని ఒకరు అనవచ్చు. కాని, "రోజుకు ఒక గంట ఎక్కువగా నీవు పడక మీద ఉండాలి, లేకుంటే చస్తావు అని డాక్టరు చెప్పాడనుకుందాం. చదవడం ద్వారా నీ కండ్లకు రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయించాలి, లేకపోతే నీవు గుడ్డివాడవైపోతావు అని డాక్టర్ అన్నాడనుకుందాం. నీ బిడ్డకు రోజుకు ఒక గంటసేపు నీవు తన చదువులో సహాయం చేయకపోతే అతడు తప్పుతాడు అని ఉపాధ్యాయుడు నీకు చెప్పాడనుకుందాం. అలాగైతే సమయాన్ని ఎలాగో అనుకూలం చేసికోవా? అప్పుడు నీకు సమయం కన్పిస్తుందా?" కాబట్టి ప్రభువు కొరకు సమయాన్ని అనుకూలం చేసికొందాం, మన సమయాన్ని ప్రభువుకు సమర్పిద్దాం.

**మన సామర్థ్యాలు**

ఆయన మనకు ప్రసాదించిన సామర్థ్యాలను దేవునికి సమర్పించుదాం. మనకందరికి దేవుడు ప్రసాదించిన తలాంతులు, నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని ఆయన మహిమ కొరకు మనం వాడాలని మత్తయి 25,14-30లోని తలాంతుల ఉపమానం మనకు బోధిస్తుంది. ఆ ఉపమానంలో, ఒక తలాంతువాడు, తన తలాంతును పూడ్చి పెట్టాడు. స్వార్థము, నులివెచ్చనితనం, భక్తిహీనత, విముఖత, అలసత అనే సమాధులలో మన తలాంతులను పూడ్చి పెట్టకుండా మన సామర్థ్యాలను దేవాది దేవునికి మరియు సమాజం కొరకు వినియోగించుదాం.

**మన డబ్బు**

మన ఆస్తులను కూడా మనమాయనకు సమర్పింప బద్ధులమైయున్నాం. "వారు తమ స్థిర చరాస్తులను అమ్మి, అందరకును వారి వారి అవసరములను బట్టి పంచి పెట్టిరి" (అపోస్తులుల కార్యములు 2,45). మాసిడోనియాలోని క్రైస్తవులు, "నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను" (2 కొరింతీ 8,2). దేవుని పని విస్తరించడంలో, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో మన ఆస్తులను ఉపయోగించక పోయినట్లయితే, మన ప్రేమ లోతు లేనిదైయుంటుంది.

**మన సమస్తం**

మన "సమస్తము" ప్రభువునకు సమర్పించాలి. (మత్తయి 22,37). "ప్రభువునకు... నేనేమి అర్పింపగలను?" అని ప్రశ్న అడిగిన తరువాత, "నేను నా మ్రొక్కులు చెల్లించుకొందును"నని కీర్తన కారుదు అంటున్నాడు. (కీర్తన 116,14 మరియు18). మరో విధంగా చెప్పాలంటే, "నేను ప్రభువునకు వాగ్దానం చేసిన ప్రతిదాన్ని జరిగిస్తాను" అని అతడు అంటున్నాడు.

మనం మన జీవితాలను ప్రభువునకు సమర్పించుకుందాం. నిరంతరం ఆయన ఇష్టం నెరవేరుస్తామని వాస్తవంగా మనం మ్రొక్కుకుందాం. మన కొరకైన దేవుని ఉపకారములు అతి శ్రేష్ఠమైనవి కాబట్టి మనము మన శ్రేష్ఠమైనవి ఆయనకు, సంఘానికి, సమాజానికి సమర్పించుదాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# దానము (ఇచ్చుట)

1. విత్తనములు కొలదిగ చల్లినవానికి కొలది పంటయే పండును. ఎక్కువ విత్తనములు చల్లినవానికి ఎక్కువ పంట పండును. ఇది జ్ఞాపకము ఉంచుకొనుడు. కావున, చింతతో గాని, ఒత్తిడి వలన గాని కాక ప్రతి వ్యక్తియు తనకు తోచినట్లు దానమొనర్పవలెను, సంతోషముతో దానవెునర్చువానిని దేవుడు ప్రేమించును. మీ అవసరము కంటె ఎక్కువగా దేవుడు మీకు ఈయగలడు. కనుక, మీరు సర్వదా అవసరమైనంత కలిగి ఉండుటయే కాక, ప్రతి ఉచిత కార్యమునకు అవసరమైన దాని కంటె ఎక్కువ కలిగి ఉందురు. (2 కొరింథీ 9,6-8)

2. విత్తువానికి విత్తనములు, తినుటకు రొట్టె సమకూర్చు దేవుడు మీకు ఎన్ని విత్తనములు కావలయునో అన్నియు సమకూర్చి, వానిని వర్ధిల్లజేసి మీ ఉదార గుణము వలన మంచి పంట పండునట్లు చేయును. మీరు సర్వదా ఉదారస్వభావులగునట్లు ఆయన మిమ్ము సదా భాగ్యవంతులను చేయును. మా ద్వారా మీరు పంపు దానములకు పెక్కుమంది దేవునికి కృతజ్ఞతాస్తుతులు అర్పింతురు. (2 కొరింథీ 9,10-11)

3. 'పుచ్చుకొనుటకంటె, ఇచ్చుట ధన్యము' అని ప్రభువైన యేసు చెప్పిన మాటలను జ్ఞాపక ముంచుకొని కష్టించి, కృషి చేయుట ద్వారానే బలహీనులకు సహాయపడవలెనని నేను అని విషయములలో మీకు ఆదర్శము ఇచ్చితిని. (అపోస్తులుల 20,35)

4. ఒకరికొకరు మేలొనర్చి ఉన్నదానిలో పాలు పంచుకొనుట మరువకుడు. ఇవియే దేవునికి ప్రీతికరమైన బలులు. (హెబ్రీ 13,16)

5. పరులకు మీరు ఒసగుడు. మీకును ఒసగబడును, కుదించి, అదిమి, పొర్లిపోవు నిండు కొలమానముతో ఒసగబడును. మీరు ఏ కొలతతో కొలుతురో, ఆ

కొలతతోనే మీకును కొలువ బడును" అని యేసు పలికెను. (లూకా 37-38)

6. "నీవు పరిపూర్ణుడవు కాగోరినచో, వెళ్లి నీ ఆస్తిని అమ్మి, బీదలకు దానము చేయుము. అపుడు పరలోక మందు నీకు ధనము కలుగును. నీవు వచ్చి నన్ను అనుసరింపుము" అని ఆయన సమాధానమిచ్చెను". (మత్తయి 19,21)

7. "కొన్ని మారులు ఉదారముగా ఖర్చు చేయువాని సంపదలు పెరుగును, మితముగా ఖర్చు చేయు వాని సంపదలు తరుగును. ఉదారముగా నిచ్చువాడు వృద్ధిచెందును, నీళ్ళు పోయువానికి దేవుడు నీళ్లు పోయును". (సామెతలు 11,24-25)

8. "పేదల నాదుకొన్నచో ప్రభువుకే అప్పిచ్చినట్లు, ఆ అప్పును ఆయన తప్పక తీర్చును". (సామెతలు 19, 17)

9. "దుష్టుడు బాకీ తీసికొని అప్పు తీర్చడు. కాని సత్పురుషుడు ఉదారముగా ఇచ్చును". (కీర్తన 37,21)

10. "క్రీస్తు మన కొరకై ప్రాణమును అర్పించుటను బట్టి ప్రేమ స్వరూపము మనకు బోధపడినది. కనుక మనము కూడ అవసరముతో ఉన్న తన సోదరుని చూచియు, తన హృదయ ద్వారమును మూసివేసిన తనయందు దైవప్రేమ ఎట్లు నిలిచి వుండును? బిడ్డలారా! మన ప్రేమ కేవలము మాటలు, సంభాషణములు మాత్రమే కాదు. అది చేతలలో నిరూపింపబడు యథార్థ ప్రేమ కావలయును". (1 యోహాను 3,16-18)

11. "అతడు (సత్పురుషుడు) వడ్డీ తీసికొనకయే అప్పిచ్చును. తన కార్యములనెల్ల న్యాయబుద్ధితో నిర్వహించును". (కీర్తనలు 112,5)


12. "ప్రభువు మీకీయనున్న దేశము నందలి నగరములలో తోడి యిస్రాయేలీయులలో పేద వాడెవడైన ఉన్నచో మీరు హృదయములను కఠినము చేసికొనక అతనికి సాయము చేయుడు. ఉదార బుద్ధితో అతని అక్కరలు తీర్చుడు". (ద్వితీ 15,7-8)

13. "తన భోజనమును పేదలకుగూడ వడ్డించు కరుణామయుడు దేవుని దీవెనలు పొందును". (సామెతలు 22,9)

14. "నా శిష్యుడని ఈ చిన్నవారలలో ఒకనికి ఎవడేని ఒక గ్రుక్కెడు మంచి నీరొసగువాడు తన బహుమానమును పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". (మత్తయి 10,42)

15. అతడు (సత్పురుషుడు) పేదలకు ఉదారముగా దానము చేయును. (కీర్తనలు 112, 9)

**"నీ కృప ఆకాశమంత ఉన్నతమైనది.**
**నీ విశ్వసనీయత మేఘమండలమంత ఎత్తయినది."**
**(కీర్తన 108,4)**



# శోధన

**(ఏప్రిల్ నెల సంచికలోని తరువాయి భాగం)**

బట్టలు వేసుకోవడం అవసరమే! కాని మనం ఒక ఫంక్షన్‌కు వెళ్ళే సమయంలో ఆడంబరంగా కనబడాలన్నది శోధన. అదే అహంభావం. శోధన చాలాసార్లు సెల్ఫి మాదిరిగా ఉంటుంది. శోధనకు మించిన సెల్ఫి మనకు ఇంకెక్కడ దొరకదు. ఇది సెల్ఫిల రోజులు కదా! మీరు సెల్ఫి తీసుకుంటున్నారంటే సెల్ఫ్‌ను (మనలను మనం–స్వార్థం) ఎక్కువ ప్రేమిస్తున్నారన్న విషయం ఉంది. బాగా శోధనలు ఎవరికి వస్తాయంటే అహంలో, స్వార్థంలో మునిగి తేలే వాళ్ళకే వస్తాయి. ప్రతీ స్వార్థం వెనుక సైతాను ఉంటుంది. యేసు ప్రభు శోధనలో కూడా సైతాను యేసు ప్రభు కూడ స్వార్థపరుడా కాదా అని చూస్తున్నాడు. కానీ, ఆయన స్వార్థపరుడు కాదు. ఆయనకు చాలా ఆత్మగౌరవం ఉంది కాని స్వార్థం, అహంభావం లేదు. ఆయన తన తండ్రి కంటే తనను ఎప్పుడు ఎక్కువగా ప్రేమించుకోలేదు. ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు తన తండ్రి మహిమనే కోరాడు కాని, తన స్వకీయ మహిమ కోరలేదు. అందుకనే ఆయన శోధనను తట్టుకున్నాడు. ఆ క్షణంలో సైతాను చెప్పినట్లు ఆ రాళ్ళను చూస్తే, "అరే ఆలోచన (ఐడియా) చాలా బాగుంది" (ఒక ఐడియా మీ జీవితాన్ని నాశనం చేస్తుంది). నిజమే కదా కొండపై నుండి కిందికి దిగి ఎవరి ఇంటికో వెళ్ళి భోజనం చేసే లోపు స్పృహ కూడ కోల్పోవచ్చు. ఇప్పటికే నలభై రోజులైంది. యేసు ప్రభు ఉన్న కొండ దిగాలన్నా చాలా సమయం పడుతుంది. వాస్తవానికి అప్పటికే ఆయన చాలా బలహీనంగా ఉన్నాడు. ఏదైనా కాస్త కడుపులో పడితేనే ఆయనకు కొండదిగే శక్తి వస్తుంది. కాబట్టి ఆయన తినాలి. కాని అక్కడ తినడానికి ఏమి లేదు. రాళ్ళను

రొట్టెలు చేసుకోగలిగిన శక్తి ఆయనకు ఉంది. అయితే సైతాను ఎలా రెచ్చగొడుతుందో చూడండి. ఈ శోధనలో యేసు ప్రభువు అహంభావాన్ని రెచ్చగొట్టడానికి సైతాను "నీవు దేవుని కుమారుడవైతే" నీకై నువ్వు దేవుడవైతే? నీ శక్తిని నిరూపించుకోమని వాడిన పదజాలాన్ని గమనించండి. ఇదొక శోధన. యేసు ప్రభు అనుకుంటే క్షణంలో ఆ రాళ్ళను రొట్టెలుగా చేసేవారు. అయితే ఎందుకు ఆయన అలా చేయలేదు? అందులో ఉన్న శోధన ఏంటి? ఒక వేళ అక్కడ ఏదైనా భోజనం తయారుగా ఉంటే తినేవారు. అయితే ప్రత్యేకంగా రాళ్ళను రొట్టెలుగా చేయడానికి ఆయన తన దైవత్వాన్ని ఉపయోగించాలి. తనకు తానుగా దేవుడై ఉన్న ఆయన, ఆది నుంచి, పుట్టక ముందు నుంచి దేవుడై ఉన్న ఆయన, తాను మానువుడిగా జీవించడానికి కావలసిన రొట్టె విషయంలో దైవత్వాన్ని ఉపయోగించుకోవడమే శోధన. ఒక వేళ ఆయన తను జీవించడానికి, తన మనుగడ సాగించడానికి తను జీవించిన 33 1/2 సంవత్సరాలు తన దైవత్వాన్ని ఉపయోగించుకొని మానవ జీవితంలోని, కష్టాలను, కడగండ్లను ఎదుర్కొని ఉంటే మీరు గాని, నేను గాని చాలా సులభంగా ఏమంటామంటే "నీ కేమిటి? దేవుడివి! మాలాగా మానవుడిగా నీవు జీవిస్తే జీవితంలోని కష్టాలు, బాధలు, కన్నీళ్ళు నీకు తెలుస్తాయి" అంటాం!

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**


లూర్థుస్వామి
బెల్లంపల్లి

*Congratulations*

**2021 తపస్సుకాల యిర్మీయా గ్రంథం వ్రాసే పోటీ విజేతలు**

**మొదటి బహుమతి - రాజమణి, బెల్లంపల్లి**
**రెండవ బహుమతి - వి. బాబురావు, రేపల్లెవాడ**
**మూడవ బహుమతి - ఐసక్, చెన్నూర్**

**బహుమతి ప్రదాన తేదీ తరువాత తెలియజేయబడుతుంది**




## ఆరోగ్య దాతగా క్రీస్తు (8-9)

**2. ఆరోగ్యదాతగా క్రీస్తు 8-9**

మత్తయి గారు ఈ భాగంలో క్రీస్తుని ఆరోగ్యదాతగా చిత్రించాడు. ప్రభువు ఇక్కడ మొత్తం 9 అద్భుతాలు చేసాడు. మత్తయి వీటిని మూడు భాగాలుగా విభజించాడు. ఒక్కోభాగంలో మూడు అద్భుతాలు వస్తాయి. మొదటి భాగంలో కుష్ఠ రోగికి వ్యాధి నయంజేయడం, శతాధిపతి సేవకునికి పక్షవాతం నయం చేయడం, పేతురు అత్తకు జ్వరం కుదర్చడం అనే మూడు అద్భుతాలు వస్తాయి. ఇక్కడ క్రీస్తు వాక్కులోని శక్తి ముఖ్యం. అతడు ఒక్క పలుకు పలకగానే వ్యాధులు తొలగిపోతాయి.

రెండవ భాగంలో తిబేరియా సరస్సులో తుఫానును అణచివేయడం, పిశాచ పీడితులను బాగు చేయడం, పక్షవాత రోగికి ఆరోగ్యం చేకూర్చడం అనే మూడు అద్భుతాలు వస్తాయి. ఇక్కడ ఆపదలో ఉన్నవారి విశ్వాసం ముఖ్యం. శిష్యులు "ప్రభూ! మేము మునిగిపోతున్నాము, రక్షించు" అని ప్రార్థించారు. పక్షవాతరోగి బంధువులు రోగిని క్రీస్తు దగ్గరికి తీసుకొనివచ్చి వ్యాధిని నయంజేయమని విశ్వాసంతో అడిగారు.

మూడవ భాగంలో యాయీరు కుమార్తె రక్తస్రావరోగి, ఇద్దరు గ్రుడ్డి వాళ్ళు, మూగ దయ్యం అనే మూడు స్వస్థత కథనాలు వస్తాయి. ఇక్కడ రోగుల విశ్వాసం ముఖ్యం. యాయీరు చనిపోయిన తన కుమార్తెను బ్రతికించమని వేడుకొన్నాడు. గ్రుడ్డివాళ్ళు "ప్రభూ! మమ్ము కరుణించు" అని అడుగుకొన్నారు. వారి విశ్వాసాన్ని మెచ్చుకొని ప్రభువు వారికి ఆరోగ్యాన్ని చేకూర్చాడు.

మనమూ వ్యాధిబాధల్లో చిక్కుకొంటాం. మనము కూడా ఆ రోగుల్లాగే ప్రభుని నమ్మి అతన్ని శరణువేడాలి. ఆ గ్రుడ్డివారిలాగ, యాయీరులాగ, శతాధిపతిలాగా నమ్మకంతో ప్రభువుని వేడుకోవాలి. పక్షవాత రోగి మిత్రుల్లాగ, గ్రుడ్డివానిలాగ మానసికంగా ప్రభువు దగ్గరికి రావాలి. రక్తస్రావరోగి వలె మానసికంగా అతన్ని తాకాలి. భక్తి, విశ్వాసము కలవారికి ఇప్పుడు కూడా అద్భుతాలు జరుగుతూనే ఉంటాయి.

ఈ భాగంలో క్రీస్తు ప్రధానంగా ఆరోగ్యదాత. అదే విధంగా, బోధకుడుగా కూడా కనిపిస్తాడు. 8,18-22లో శిష్యలక్షణాలను యేసు బోధించాడు. 9,9-13లో యేసు ప్రభు మత్తయిని శిష్యునిగా ఎన్నుకొన్నాడు. 9,35-38లో మంచి కాపరిగా వ్యవహరించాడు.

**3. సువార్త ప్రచార ప్రసంగం 10**


మత్తయి 10వ అధ్యాయం యేసు ప్రభుని సువార్త ప్రచార ప్రసంగం. ఈ సువార్తలోని ఐదు పెద్ద ఉపన్యాసాల్లో ఇది రెండవది.

క్రీస్తు పండ్రెండుమంది శిష్యులను ఎన్నుకొని వారికి సువార్త బోధక సూత్రాలను వివరించాడు. మొదటి మిషనరీ క్రీస్తే. అతడు తన తరపున తాను పండ్రెండు మందిని మిషనరీలుగా పంపాడు. తర్వాత వారు క్రీస్తు ఉద్యమాన్ని కొనసాగిస్తారు. దైవరాజ్యాన్ని గూర్చి బోధించడం, వ్యాధులు నయంజేయడం, పిశాచాలను పాలద్రోలడం వారి పని. బాధలతో క్రుగ్గుతూ కాపరిలేని మందలాగ నిస్సహాయులుగా ఉన్న జనం దగ్గరికి వారు పంపబడ్డారు (9,36).

శిష్యులు క్రీస్తు జీవితకాలంలో ఇస్రాయేలు ప్రజలకే బోధిస్తారు. ఉత్థానానంతరం అన్యజాతి ప్రజలకు గూడ బోధిస్తారు. వారు క్రీస్తు ఉత్థానం తర్వాత అధికారం పొంది బోధించారు (28,20). ఇప్పుడు వారి బోధ అనుభవం గడించడానికి మాత్రమే.

సువార్త బోధక సూత్రాలు ముఖ్యంగా 1-16 వచనాల్లో ఉన్నాయి. కొందరు శిష్యులను నమ్మరు. వారి బోధను అంగీకరించరు. పైగా వారిని హింసిస్తారు కూడా. గురువు లాగే శిష్యులకు కూడా హింసలు తప్పవు (10,16-25). శిష్యులు సువార్త ప్రచారంలో దేవుని మీద ఆధారపడాలి. సొంతబలం మీదగాని డబ్బుమీదగాని ఆధారపడకూడదు. వారు బంధువులకు, సొంత కుటుంబాలకు అంటిపెట్టుకొని ఉండి పోకూడదు. ప్రజల నిరాదరణకు, శత్రువుల హింసలకు భయపడకూడదు. అల్పప్రాణులైన పిచ్చుకలను పోషించే దేవుడు తన శిష్యులను కాపాడకపోడు (10,29-31). ఈ సుత్రాలు సువార్త బోధక ప్రక్రియలో నేడు మనకు కూడా ఉపయోగపడతాయి.

**సశేషం....**





## పునీత సెబస్తీను

**సైనికుడు, క్రైస్తవ విశ్వాసి, విలుకాండ్రు, క్రీడాకారులు, సైనికులు, తుపాకీ తయరీదారుల పాలక పునీతుడు, వేదసాక్షి (క్రీ॥శ॥ 257-288)**

రోము పవిత్ర నగరంలో సంభవించిన గొప్ప అగ్ని ప్రమాదంలో అమూల్యమైన వస్తుసంపదలు, పుస్తక భాండాగారాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. పునీత సెబస్తీను వీరోచిత చరిత్ర నమోదు కావింపబడిన గ్రంథం కూడ భస్మీపటలం కావడం దురదృష్టకరం.

పునీత సెబస్తీనుగారు ఇటలీలోని మిలాను నగరవాసి. క్రీ॥శ॥ 283లో రోమను సైన్యంలో చేరారు. మంచి యుద్ధనేర్పరి. ఒకసారి యుద్ధంలో దియోక్లెషియన్ చక్రవర్తిని ప్రాణాపాయం నుండి అతను కాపాడాడు. చక్రవర్తికి అభిమాన పాత్రుడయ్యారు. చక్రవర్తి క్రైస్తవ విరోధి. లెక్కలేనన్ని వేదహింసలకు పాల్పడిన క్రూరుడు. పునీత సెబస్తీను గారు రహస్య క్రైస్తవుడుగా ఉండేవారు. క్రీస్తు విశ్వాసం వదులుకోలేక పునీత మర్సెల్లియను మరియు పునీత మార్కుసు గారిని మరణశిక్ష అమలు పరచినప్పుడు సెబస్తీనుగారు కూడ చూచి చలించిపోయారు. తాను రహస్య క్రైస్తవుడుగానే సువార్త ప్రచారంకు నడుంకట్టారు.

సైనికుడుగా ఉంటూనే ప్రార్థన, ప్రభు నామ స్మరణ చేసే సెబస్తీను గారికి ప్రభువు అద్భుత శక్తుల్ని దయచేశారు. అందువల్ల వారు రహస్యంగా రాజ భవంతికి వచ్చి పోయేవారెందరినో క్రైస్తవ విశ్వాసంలోకి తెచ్చారు. చెరసాలకు న్యాయాధిపతియైన నికోస్ట్రేటసు భార్యయైన జోయ్ చెవుడు, మూగతనంతో బాధపడుతుండగా సెబస్తీను గారు ప్రార్థించి ఆమెకు స్వస్థత దయచేశారు. చెరసాల భద్రతాధికారి క్లాడియసు మరియు రోమునగర పౌరపాలనాధికారి క్రొమేషియసు మరియు ఆయన కుమారుడు త్రిబూషియసు రోగముతో బాధపడుతుండగా సెబస్తీను గారు వారిని వ్యాధి విముక్తులను గావించి వారిని క్రీస్తు రహస్య విశ్వాసులుగా మార్చారు.

దానితో క్రొమేషియసు ప్రభు ప్రేమ పూరితుడై క్రైస్తవ ఖైదీల్ని బానిసల్ని విడిచిపెట్టాడు. ఈ లోక సంపద అధికారంపై విరక్తి చెంది తమ పౌరపాలనాధికార ఉన్నత పదవిని తృణప్రాయంగా పరిత్యజించాడు. అయితే డియోక్లెషియసు చక్రవర్తి సెబస్తీను గారు క్రైస్తవుడని తెలియక తన అంగరక్షక దళానికి అధిపతిగా వారి పేరును ప్రకటించాడు. మెక్సిమియాను చక్రవర్తి వలె తూర్పు ప్రాంతంలో క్రైస్తవులు ప్రబలకుండ వేదహింసలకు కంకణం కట్టుకున్నాడు. కాని సెబస్తీను గారు రహస్య క్రైస్తవుడని తమ చుట్టూరా ఉన్న అనేక మంది ప్రముఖులనే క్రీస్తు భక్తులుగా మార్చిన నమ్మక ద్రోహియని తెలిసి ఉగ్రుడయ్యాడు, నిర్బంధించి మరణశిక్ష విధించాడు.

రాజభటులు సెబస్తీను గారిని ఊరి బయటకు లాక్కొనిపోయి పాతిపెట్టబడిన ఒక కొయ్యకు కట్టివేసి వారి శరీరంలో గ్రుచ్చుకుపోయేలా బాణాల్ని జారవిడిచారు. చనిపోయాడని భావించి వెళ్లిపోయారు. అయిత పునీత కస్తూలసు గారి భార్య వితంతువుగా పుణ్య జీవితం జీవిస్తుంది. ఆమె కొన ఊపిరితో ఉన్న సెబస్తీను గారికి గ్రుచ్చుకున్న బాణాల్ని తొలగించి ఇంటికి తీసుకువెళ్లి వైద్యం, ఆహారం ఇస్తూ కాపాడింది. ఆరోగ్యం పుంజుకున్న సెబస్తీను గారు సరాసరి రాజమందిరానికి ధైర్యంగా వెళ్లి చక్రవర్తిని చీవాట్లు పెట్టారు. ప్రజా స్వేచ్ఛకు, మత స్వాతంత్ర్యానికి అడ్డుచెప్పే చక్రవర్తి ప్రజారంజకుడు ప్రజా పాలకుడెలా అవుతాడని గద్దించారు. క్రీస్తు వాక్యం రెండంచుల ఖడ్గమని క్రైస్తవులు ప్రేమ, శాంతి కాముకులని వారిపట్ల సుహృద్భావం వహించాలన్నట్లు బలంగా వాదించారు. తన క్రూరత్వాన్ని ఇకనైనా మానుకొమ్మని హితవు పలికి క్రీస్తును స్తోత్రించారు.

చక్రవర్తి దియోక్లేషియన్ రాజు మారుమాట్లాడలేక సెబస్తీను గారిని చచ్చేవరకు కొట్టాలని శిక్ష విధించాడు. బలమైన కొరడా దెబ్బలవల్ల సెబస్తీను గారు క్రీ॥శ॥ 288లో సువార్త సాక్షి మరణంను ప్రేమతో స్వీకరించారు. అప్పియన్ మార్గం ప్రక్కనగల క్రైస్తవ సమాధుల వాటికలో వారి భౌతిక శరీరం సమాధిచేయబడింది. ఈ పునీతుని మధ్యవర్తిత్వ ప్రార్థనా సాయం వల్ల ప్లేగు వ్యాధి నుండి 680లో రోమ్, 1575లో మిలాన్, 1599లో లిస్బన్ నగరాలు కాపాడబడ్డాయి. 4వ శతాబ్దంలో పునీత అంబ్రోసు గారిచే ఘనంగా శ్లాఘింపబడిన ఘనుడు. వారు విలుకాండ్రు, క్రీడాకారులు, సైనికులు, తుపాకీ తయారీదార్లుకు పాలక పునీతులుగా ఉన్నారు. నమస్కరింప, పూజింప, స్తుతింపదగిన అని వీరి పేరుకు అర్థం.

## తపస్సు కాలంలో 50 బైబిల్ గ్రంథ వాక్యాలు వ్రాసే పోటీ ఫలితాలు

Sr. Riya, Devapur
Sr. Liza SH, Sirpur
Sr. Liza Manuel CMC, Jandavenkatapur
Sr. Joslin FCC, Ramakrishnapur
Sr. Ranjitha FCC, Bellampally
Sr. Sancta Rose CMC, Bheemaram
Sr. Kalpana Francis ASMI, Dahegaon
Sr. Sowmya Francis ASMI, Dahegaon

Jaya Mary, Devapur
Anthonamma, Devapur
D. Swathi, Kazipally
D. Pramod, Chandrapally
R. Sharadha, Chandrapally
D. Kalavaani, Chandrapally
G. Maunika, Chandrapally
S. Leonard, Ramakrishnapur
B. Alphy, Mancherial
D. Siddartha, Mancherial
J. Manimala, Marthidi
D. Neha, Rampur
K. Eshwar, Indervelly
K. Sindhura, Indervelly
K. Thara, Indervelly
B. Vasantha, Jandavenkatapur
B. Rakshitha, Jandavenkatapur
R. Jaya, Adilabad
T. Fathima, Mandamarri
K. Ashiwini, Bellampally
K. Komali, Bellampally

**CONGRATULATIONS TO THE WINNERS**
**DISTRIBUTION OF PRIZES WILL BE INTIMATED LATER**



# పునీత తోమాసు

**(అపోస్తులుడు, వేదసాక్షి, భారత దేశ అపోస్తులుడు, గృహ నిర్మాణ శిల్పుల పాలక పునీతుడు క్రీ॥శ॥ 1వ శతాబ్దం)**

ప్రాచీన నాగరికతకు పెట్టింది పేరు మన పుణ్యభూమి భారతదేశం. ఈ దేశానికి క్రీస్తు సందేశాన్ని తొలిసారిగా అందించిన మహావ్యక్తి పునీత తోమాసు గారు. వీరినే తోమా లేక థామస్ గారని కూడ అంటారు. స్వయంగా యేసు ప్రభుతో సంచరించి వారిచే పిలవబడిన పండ్రెండు మంది శిష్యుల్లో ఒకరు. వీరిని 'దిదీము' అని కూడా అంటారు. వీరిది గలిలయ ప్రాంతం. మత్స్యకారుడు. ఏసు ప్రభుని పిలుపు విని వారిని అనుసరించిన వినయశీలుడు. యేసు ప్రభువు వారు ఎక్కువగా ప్రేమించే బంధువు లాజరు. సువార్తలో పేర్కొన్న ప్రకారం వ్యాధితో లాజరు మరణానంతరం ప్రభువు ఆయన గృహాన్ని సందర్శించడానికి బెతానియా గ్రామం బయలుదేరారు. అయితే సత్యాన్ని ముక్కు సూటిగా మాట్లాడే ఏసు ప్రభుని, వారి శిష్యుల్ని యూద మత ఛాందసులు లాజరు ఇంటికి ఏసుతో పాటు వెళ్లేందుకు మిగతా శిష్యులు జంకుతున్న సమయంలో "మనము కూడ వెళ్లి ఆయనతో చనిపోవుదము" (యోహాను 11,16) అని తోడి అపోస్తులతో ధైర్యంగా చెప్పింది తోమాసు గారే. కడరా భోజన సమయంలో "ప్రభూ! మీరు వెళ్లు స్థలమేదో మాకు తెలియదు. ఇక మార్గమెట్లు ఎరుగుదుము" (యోహాను 14,5) అని ఏసు క్రీస్తుని అడిగింది తోమాసు గారే ప్రభువు పునరుత్థానుడైన తర్వాత తోమాసు గారు లేని సమయంలో అపోస్తులుకు దర్శనం ఇచ్చారు. ఈ విషయాన్ని తోమాసు గారికి తెలిసినప్పుడు తాను నమ్మనంటారు. రెండో పర్యాయం తానుండగనే ఏసుప్రభువు కనిపించినపుడు తాను "నా ప్రభూ! నా దేవా!" అంటూ తమ విశ్వాసాన్ని వెల్లడించారు. (యోహాను 20,24-28)

అపోస్తులు అందరు క్రీస్తు సందేశాన్ని ప్రచారం చేసేందుకు వివిధ ప్రాంతాలకు వెళ్లినప్పుడు తోమాసు గారు మేదలు, పర్షియనులు (ఇరాన్), ఆ పిమ్మట భారతీయులకు సువార్తా సందేశాన్ని అందించారు. పర్షియాలో సువార్త ప్రచారం పిమ్మట క్రీ॥శ॥ 52లో సముద్ర ప్రయాణం చేసి భారత గడ్డపై అడుగు పెట్టారు. దక్షిణ మలబార్‌లోని పెరియార్ నదితీరం ముఖ ద్వారాన ఉన్న క్రాంగనురు గ్రామం చేరుకున్నారు. అక్కడ బోధించి కాళి, కళియకరు, శంకరపురి, పాకలోమట్టం అను ఇంటి పేర్లు గల నాలుగు కుటుంబాల వారికి జ్ఞానస్నానమిచ్చి క్రైస్తవుల్ని చేశారు. మన భారత దేశంలో వీరే తొలి క్రైస్తవులు. వీరికి తోమాసు గారు క్రైస్తవ మత సిద్ధాంతాల్ని, ఆచార వ్యవహారాల్ని, సాంప్రదాయాల్ని అలవాటు చేశారు. అటు పిమ్మట ఇంకా దక్షిణాదినే ఉన్న కొడుంగళ్ళూర్, పాలయూర్, కోకమంగళం, నిరణం, కాయల్, క్విలోన్, కొట్టైకావు ప్రాంతాల్లో సువార్త ప్రచారం చేసి క్రైస్తవ సంఘాల్ని స్థాపించారు. ఈ విధంగా పునీత తోమాసు గారు క్రీస్తు సువార్తను చాటుతూ, జ్ఞానస్నానాలిస్తూ అనేక వ్యయ ప్రయాసల కోర్చి చెన్నై (మద్రాసు) పట్టణంకు చేరుకున్నారు. ఆ పరిసర ప్రాంతాల్లో మానవులంతా ఒకటేనని, దైవ సంతానమని, క్షమాగుణంతో, ప్రేమ, సేవా భావాలతో సహజీవనం చేయాలని బాల్య వివాహాలు, సతీసహగమనాలు, కుల వ్యత్యాసాలు కూడదని, విగ్రహారాధన, సృష్టి వస్తువుల పూజను మాని ఏసుప్రభునే ఆరాధించి గౌరవించాలని బోధిస్తూ అనేక మందిని క్రైస్తవ జీవన విధానంలోకి తీసుకువచ్చారు.

తోమాసు గారిని ఇలాగే కొనసాగనిస్తే తమ గౌరవ ప్రతిష్టలు, ఆదాయంకు గండి పడుతుందని భవించిన వారు ఆయన పీడను తొలగించు కోవాలని యోచించారు. ఒక రోజున వారిపై దాడి చేసి ఈటెతో పొడిచి చంపారు. ఇది క్రీ॥శ॥ 72లో జరిగింది. వీరు హత సాక్షిగా మరణించిన మైలాపూరు వద్దనున్న కొండ తామస్ మౌంట్‌గా వ్యవహరింపబడుతోంది. అక్కడున్న వీరి అద్భుత సిలువను (మార్ తోమా స్లీవ) భక్తులు పూజిస్తుంటారు. మరియు మద్రాసులో వీరి జ్ఞాపకార్థం సెంట్ తోమాస్ పెద్ద దేవాలయం నిర్మితమై ఒక తీర్థ స్థలంగా విరాజిల్లుతోంది. ఆ ప్రదేశాన్ని 'సాంతోమ్'గా పిలుస్తారు. తర్వాత 3వ శతాబ్దాంలో వీరి అస్థికలు ఎడాస్సా నగరానికి కొనిపోబడటం జరిగింది.

**ధ్యానాంశం**

**అందుకు యేసు "సాధ్యమగునేని అనుచున్నావా? విశ్వసించువానికి అంతయు సాధ్యమే" అని పలికెను. (మార్కు 9,23)**

---

## ధ్యాన కేంద్ర నిర్మాణము కొరకు ప్రార్థన

ప్రభువా, నీ నామ మహిమ కొరకు
మరియు ఆదిలాబాద్ గురుపీఠంలో
సువార్త వ్యాప్తి కొరకు నిర్మించబడుతున్న
ధ్యానకేంద్రాన్ని ఆశీర్వదించండి.
ఎటువంటి ఆటంకములు లేకుండా
దానిని సకాలంలో పూర్తి చేయుటకు
తద్వారా మీ సువార్తను ప్రకటించుటకు
మాకు అనుగ్రహం దయచేయమని
ప్రార్థించుచున్నాము. ఆమెన్.

# శుభవచనం బైబిల్ క్విజ్

**సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 1 - 25 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ...........................

ఫోన్ నెంబర్.................................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి**

1) దైవభీతికి మించిన .....................................................లేదు.

2) .......................................గుడారమున నేను ...................................... సేవించితిని.

3) ................................వాక్యములు.............................దానము కంటె..............................

4) ...............................కోరుకొనే వారు వృద్ధులగు వరకును............................ఉండి పోయెదురు.

5) .........................................పట్ల భయభక్తులు చూపినచో................................తొలగిపోవును.

6) ..............................................ప్రేమించువాడు..........................................ప్రేమించినట్లు.

7) ......................................................తో వాదింపకుము.

8) ....................................., ....................................కూడ గర్వమునకు ఏవగించుకొందరు.

9) నీవు జీవించునంతకాము ............................................................ ప్రేమింపుము.

10) అతడు వారికి ....................................................నొసగెను.

11) పరిశుద్ధుడైన.................................................నామము తెలికగా ఉంచరింపవలదు.

12) .............................................................. ఆశ్రయింపుము.

13) తల్లికి కోపము రప్పించువాడు .................................................. గురియగును.

14) నీ మాటల వలననే నీకు ..................................., ........................................కలుగును.

15) నమ్మదగిన .................................................... సురక్షితమైన కోటవంటి వాడు.

16) నీ బిడ్డలను ...................................................... నీడలో వసింపనిమ్ము.

17) దేవుడు ......................................................... కలవాడు.

18) ప్రభువు ........................................................అనంతమైనది.

19) నరుని, ..................................., ..................................., ....................................
అతని శీలమును పట్టియిచ్చును.

20) విధ్యావంతుడు .................................................. మెచ్చుకొనును.

21) అలవాటు చొప్పున .................................... వాని కంటె.........................................మేలు.

22) ...................................., ................................................, ................................
బరువు కంటె మూర్ఖుని బరువువెక్కువ.

23) దైవభీతియే వారికి ......................................................................

24. నీ వేదైన సంగతిని విన్నచో దానిని నీ తోనే .................................................


25) మందలింపు ......................................................వాడు పాపపు త్రోవలో నడచును.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ ఆగస్టు నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: సీరా పుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 26-51 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

మనమందరం యేసు ప్రభుని దర్శించాలని కోరుకుంటాము. ప్రతి రోజు యేసు ప్రభుని పరిశుద్ధ గ్రంథంలో, దివ్యసత్ప్రసాదంలో, దేవాలయములో, సహోదరీ సహోదరులలో మరియు ఆపదలో ఉన్న వారిలో మనం కనుగొనగలము. ఆ విషయాన్ని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




**పేరు:...............................వయస్సు.......తరగతి.......స్థలం................**

<u>సూచన :</u>

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఆగస్టు నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

"మన బంధాలలో కూడా మనము ఆనందించుదము. ఏలయన కష్టములు ఓర్పును, ఓర్పు సచ్ఛీలమును, సచ్ఛీలము నిరీక్షణను కలిగించును. ఈ నిరీక్షణ మనకు నిరాశను కలిగింపదు. ఏలయన దేవుడు మన కొసగిన పవిత్రాత్మ ద్వారా తన ప్రేమతో మన హృదయములను నింపెను" (రోమీ 5,3-5)

మనం ఇపుడు కోవిడ్ కాలంలో ఆరోగ్యపరంగా మానసికంగా బాధలలో ఉన్నాము. స్వేచ్ఛను కోల్పొయినట్లు మనకు అనిపిస్తూ ఉంది. పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి. ఈ కష్టాలు, బాధలు, వ్యాధులు శాశ్వతంగా ఉండవు. వీటన్నింటిని జయించిన ఉత్థాన క్రీస్తు బిడ్డలం మనం అని ఈ సమయంలో కూడ దేవుని వాక్యం మనకు నేర్పుతున్న సత్యం. ఈ కష్ట సమయంలో యేసయ్యను మన జీవితంలోనికి ఆహ్వానిస్తే మనలను ఆయన ఆనందంతో నింపుతారు. ఈ లోకం ఇవ్వలేని ఆనందం యేసయ్య మనకు వాగ్దానం చేస్తున్నారు. ఈ బాధలు, కష్టాలే మనకు ఓర్పును, సచ్ఛీలమును నేర్పిస్తాయి. మన ఓర్పు, సచ్ఛీలత, నిరీక్షణను ఇస్తుంది. నిరాశ మన జీవితంలోకి తొంగి చూడకుండా అవి ప్రేమతో మన హృదయాలను నింపుతాయి. "నేను మిమ్ము అనాథలుగా విడిచిపెట్టను. నేను మీ యొద్దకు వత్తును. నేను జీవించుచున్నాను కనుక మీరును జీవింతురు" (యోహాను 14,18-19) అని యేసయ్యా అన్నాడు. నా ఆనందము మీ యందు ఉండవలయుననియు, మీ ఆనందము పరిపూర్ణము కావలయుననియు నేను మీతో ఈ విషయములు చెప్పుచున్నాను (యోహాను 15,11). ఆ బాలయేసు మనలను ఆనంద దూతలుగా మార్చును గాక.



# యవ్వనుడా! వేటి కొరకు నీవు జీవిస్తావో అవి నీకు రక్షణను ప్రసాదించలేవు

మత్తయి 19,16-22 మరియు మార్కు 10,17-22 వరకు ఉన్న వాక్యములలో ఒక యువకుని గూర్చి మనం చూస్తున్నాము. ఆ యువకుని గూర్చి కొన్ని సంగతులను మనం చూడగలము. 1. అతడు యవ్వనస్థుడు (మత్తయి 19,22). 2. అతడు అధికారి (లూకా 18,18). 3. అతడు ధనవంతుడు (మత్తయి 19,22; లూకా 18,23). 4. అతడు మంచివాడు; అతడు ఆజ్ఞలను పాటిస్తూనే ఉన్నాడు (మత్తయి 19,18-20). 5. రక్షింపబడాలనే ఆసక్తి, అభిలాష గలవాడు (మత్తయి 19,16). 6. నిత్య జీవం ఎలా పొందాలో అనే దాన్ని గూర్చిన సందేశం ఎక్కడ లభిస్తుందో అతనికి తెలుసు. రక్షణకు మూలము యేసే అని ఆయనను నమ్మాడు. 7. రక్షింపబడడానికి తానేమి చేయాలో కనుగొనడానికి ఆతురతగలవాడై ఉన్నాడు. అతడు పరుగెత్తుకొని వచ్చి ఆయన ఎదుట మోకాళ్లూనినట్టు మార్కు సువార్తలో చూస్తాము (మార్కు 10,17). 8. అతడు యేసు వ్యక్తిత్వాన్ని కొంత మేర్కైన ఎరిగినవాడు. అందుకే, అతడు ఆయన యెదుట మోకాళ్లూని, "సద్బోధకుడా" అని ఆయనను సంబోధించాడు (మార్కు 10,17). 9. అతడు యేసుచే ప్రేమించబడ్డాడు (మార్కు 10,21).

నిత్యజీవం పొందడానికి తానేమి చేయాలో అడగడానికి ఆయన యేసునొద్దకు వచ్చాడు. ఒక మనుష్యుడు ధనవంతుడైయుంటేనే నీతిమంతుడై ఉంటాడని యూదుల నమ్మకం. కాని అధికారమో లేక గౌరవమో ఎవరిని రక్షింపనేరవు అన్నది సత్యము.

తన సమకాలికుల దృష్టిలో అతడు గొప్పవాడే కావచ్చు కాని అతడు ఇంకను రక్షణ లేనివాడే. ఇది మన విషయంలో కూడా సత్యమై యుండవచ్చు. అతని యవ్వనం అతనిని రక్షించదు.

దేవుని ఎలా ఆనందింప చేయాలో ఒక యువకుడు తెలిసికొనగోరడం గొప్ప విషయమే. అతని మంచితనం కూడా అతనిని రక్షింపలేదు. “ఆజ్ఞలు గైకొను” మని మొదట యేసు అతనికి తెలిపాడు. ఆ మాటలలో యేసు అతనికి ఎందుకు బదులిచ్చాడు? ఆ ధనవంతుడైన యువకుడు ధర్మశాస్త్రం క్రింద ఉన్నాడు గనుక తాను ఏ చట్టం క్రింద జీవిస్తున్నాడో, దానికి అతడు లోబడి ఉండడం క్రీస్తు అతని తొలి అక్కరగా సూచించాడు. “భోదకుడా, బాల్యమునుండి ఇవన్నియూ అనుసరించుచునేయుంటి” నని అతడు బదులిచ్చాడు (మార్కు 10,20). “ఇకను నాకు కొదువ ఏమని” అతడు ఆయననడిగాడు (మత్తయి 19,20), “ఇకను నీవు చేయవలసిందేమియు లేదు. నీవు మంచి వ్యక్తివి. ఇంతకుముందే దేవుడు నిన్ను రక్షించాడు” అని యేసు బదులియ్యలేదు. కాని, ఇంకా అధికమైన ఆదేశాలను యేసు ఇచ్చారు. తాను మంచి మనిషియై ఉండినప్పటికి అతడు చేయవలసింది ఇంకను కొంత ఉంది. కేవలం మంచితనం అతన్ని రక్షించలేదు.

మన జీవిత లక్ష్యాలుగా చేసికొన్నవేవీ - ధనమో, అధికారమో, కీర్తియో, యవ్వనమో, మంచితనమో– ఏదియు మన రక్షణకు హామీ ఇవ్వదు.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

**మార్చి నెల**
**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

మొదటి బహుమతి
**ఎ. లూర్థురాజు, దేవాపూర్**
రెండవ బహుమతి
**డి. వసంత, జెండా వెంకటాపూర్**
మూడవ బహుమతి
**జి. ప్రవళిక, బొక్కలగుట్ట**


**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

**మార్చి నెల**
**ఇంద్రధనుస్సు విజేతలు**

మొదటి బహుమతి
**డి. దీపరాణి, జెండా వెంకటాపూర్**
రెండవ బహుమతి
**ఎస్. అర్షిత్, ఇంద్రవెల్లి**
మూడవ బహుమతి
**ఎమ్. వైష్ణవి, రాపల్లి**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

# బైబిల్ దృశ్యమాలిక


పోతిఫర్ రాజు యోసేపును ఖైదులో ఉంచాడు
ఓహో దేవుడా! నాకెందుకిలా జరుగుతుంది?
ఏయ్ ఏమిటోయ్!
రోజులు గడిచాయి. జైలు అధికారి యోసేపును అభిమానించాడు.
ఆమె మంచిది కాదు ఏం చేస్తాం?
దేవుడు కాపాడతాడు
!
నిన్ను బయటకు పంపాలని ఉంది. కానీ నాకు ఆ అధికారం లేదు.
మీరు చాలా దయగలవారు


కొన్ని సంవత్సరాలు గడిచాయి.
తరువాత ఫరో రాజు భవనంలో...
నా కలకు అర్థం చెప్పగలవారు ఈ దేశంలో ఎవరూ లేరా!
!!!?
చక్రవర్తి, జైలులో ఉన్న యోసేపు మీ కలకు అర్థం చెప్పుతాడు.
నేను జైలులో ఉన్నప్పుడు నా కలకు అర్థం చెప్పాడు.
???
అతన్ని రప్పించండి. ఈ తెలివి లేని వారిని ఖైదులో వేయండి.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**సోలోమోను జ్ఞానగ్రంథము 1-19 అధ్యాయాలు**

1) తరగని నిధి (7,14)
2) పునీతులైన (10,17
3) అన్యాయమును (1,8)
4) ప్రభువును (3,9)
5) నీ సృష్టికంతటికధిపతిని (9,2)
6) మూగవారికి (10,21)
7) అల్పులను (6,6)
8) దేవుని ఆత్మము (1,7)
9) చిన్న కొయ్యముక్కను (14,5)
10) నిగ్రహం, వివేకము, న్యాయము, ధైర్యము (8,7)
11) జ్ఞానార్జనమే (4,9)
12) మన గొప్ప (2,11)
13) పుట్టి, చత్తురు (7,6)
14) కృతజ్ఞతలేని (16,29)
15) యజమానులకును, బానిసలకును (18,11)
16) మంచి యాత్మను (8,19)
17) చచ్చితిమి (5,13)
18) మహాశక్తినే (11,21)
19) మందమతులు (12,1)
20) వాక్కే, ఆరోగ్యము (16,12)
21) ప్రపంచమంతయు (17,20)
22) రక్షణబలముతో (19,8)
23) సంపూర్ణనీతి (15,3)
24) గుర్తింపవలెను (12,22)
25) సంతోషచిత్తుడనుగా (8,19)

**వచ్చే నెల పాఠ్యాంశం: సీరా పుత్రుడైన యేసు జ్ఞాన గ్రంథము 26-51 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswaramadilabad@gmail.com